# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 27 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 4


### బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా

# శివపార్వతుల కళ్యాణం



**ఘనంగా శివపార్వతుల కళ్యాణం**
**స్వయంబు గా వెలసిన బుగ్గ రామలింగేశ్వర ఆలయం**
**భారీగా ఆలయానికి పోటెత్తిన భక్తజనం**
**ఘనంగా స్వామివారి కల్యాణ మహెూత్సవం, తదుపరి రథోత్సవం**
**ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామంలో అటవీ ప్రాంతంలో వెలసిన స్వయంభు రామలింగేశ్వర ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగ ప్రతి సంవత్సరం భక్తులు వేలాది సంఖ్యలో ఆలయానికి వస్తుంటారు. ఇక్కడ ప్రత్యేక విశేషం స్వయంగా రామలింగేశ్వర స్వామివారికి ఏకబిల్వంతో ప్రత్యేక పూజలు చేయడం అదేవిధంగా ఆలయం వద్ద ప్రాచీన కాలంలో ..మిగతా 2లో



### కాంగ్రెస్ సర్వేలో గెలుపుపై

# అనూహ్య స్పందన?

**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల దృశ్య ఓటు హక్కు కలిగి న పట్టభద్రులకు ఫోన్ కాల్స్ ప్రజా అభిప్రాయ సేకరణ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ల తో పాటు అన్యుహంగా బిజెపి అంజిరెడ్డి పేరు వినబడుతోంది. నేడు ఎన్నికలు జరుగుతున్న దృశ్య, అభ్యర్థుల ఓటు బ్యాంకు కొరకు కాంగ్రెస్ చేపడుతున్న సర్వేలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారాయి..? గత రెండు రోజుల వరకు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి బరిలో ఉండగా,బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఇరువురుపై పోటాపోటీ ప్రచారం జరుగుతున్నట్లు సర్వే వివరాలు ఫోన్ కాల్ ద్వారా విశ్వసనీయ సమాచారం. ప్రచారం జరుగుతున్న వేళ. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయ సేకరణ లో ఫోన్ కాల్ సర్వే జరిగినట్టు తెలుస్తోంది.అనూహ్యంగా ఈ సర్వేలో కాంగ్రెస్ అభ్యర్థి, బిజెపి అభ్యర్థి, పేర్లతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థి భారీగా బలంగా పోటీ చేస్తున్నట్టు పట్టబద్రులు చర్చించుకుంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం బడా నేతలతో జరిగిన చర్చల అనంతరం ఈ సర్వే కాల్స్ రావటం అభ్యర్థిపై కాంగ్రెస్ వర్గాల్లో రోజురోజుకు ఉత్కంఠ పెరుగుతోంది అని ప్రజాభిప్రాయ సేకరణ లో గెలుపు అని కార్యకర్తలు అంటున్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలు

# సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26.** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహణకు 48 మంది ప్రెసిడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రెసైడింగ్ అధికారులు, 116 మంది ఒపిఒ లను, 52 మంది మైక్రో పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. ఏం.ఎల్.సి. ..మిగతా 3లో



### ప్రశాంత వాతావరణంతో

# ఎన్నికలు నిర్వహిస్తాం

## ఎమ్మార్వో రహీముద్దీన్

**తాడ్వాయి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తాడ్వాయి మండలానికి బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు అని ఎమ్మార్వో రహీముద్దీన్ తెలిపారు. ఎన్నికలను పకడ్బందీగా , ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడ్వాయి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో నిర్వహిస్తామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్ ఓట్లు 671, టీచర్స్ ఓట్స్ 44 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ టైం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీముద్దీన్, ఎంపీడీవో సాజిద్ అలీ, ఆర్ ఐ, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం

మొదటి పేజీ తరువాయి...

వెలసిన నీటి గుండం వెలిసింది అని స్థానికుల సమాచారం. ఈ యొక్క నీటి గుండంలో ఈ యొక్క మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలు చేయడం, తదుపరి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీ అదేవిధంగా ఇక్కడ విశాలమైన వాతావరణం దట్టమైన అడవి ప్రాంతం కాబట్టి భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బంది అన్ని రకాల సదుపాయాలతో కూడిన ఏర్పాట్లను చేయడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క ఆలయం వద్ద నిత్య అన్నదానం కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. అంతేగాక ప్రతి సోమవారం భక్తుల సౌకర్యార్థం కామారెడ్డి నుండి రామలింగేశ్వర ఆలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ యొక్క ప్రాంగణంలో గోశాల తో పాటు, చిన్నపిల్లలు ఆడుకునేందుకు చిల్డ్రన్ పార్క్, ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి ఆలయం, అదేవిధంగా జంట నాగుల ఆలయం, నిర్మించారు. ఈ మధ్యకాలంలో భక్తుల విరాళాలతో వృద్ధాశ్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ యొక్క మహాశివరాత్రి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఏఎస్పీ చైతన్య రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, మాజీ రామారెడ్డి మండల జడ్పీటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, సహాయకులుగా పోలీస్ శాఖ, వైద్య సిబ్బంది, విద్యుత్ శాఖ, భారీగా భక్తజనం, తదితరులు స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సత్రంలో అభిషేకాలు

### ఆర్యవైశ్య సత్ర చైర్మన్ గంజి సతీష్ గుప్తా

**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివునికి మరియు అమ్మవారికి మహా అభిషేక కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గంజి సతీష్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు లక్ష్మి రాజ్యం, కోశాధికారి ఉప్పల రమేష్,ఉప కార్యదర్శి ఆర్యవైశ్య జిల్లా మహాసభ రాజకీయ విభాగం ఎక్స్యూటివ్ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, రామారెడ్డి మాజీ సర్పంచ్ శైలజ శ్రీనివాస్, సత్రం మేనేజర్ అరవింద్, అశోక్,రామారెడ్డి పురోహితులు నాగరాజు శర్మ, నాగరాజు, భాను తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఘనంగా మహా శివరాత్రి సందర్భంగా శ్రీ రాజా రాజేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరము ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ప్రజలందరూ బాగుండాలని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని రాజా రాజేశ్వర గుడి నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా హనుమాన్ గుడి దాకా స్వామి వారిని పల్లకిలో సామీ వారికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలతో స్వామి వారికి భజన భక్త మహాజనులందరు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మల్లేష్ కోరారు. ఈ యొక్క స్వామివారి సేవలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, గ్రామ ప్రజలు తదితరులు శ్రీ రాజా రాజేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయస్వామి కృపకటాక్షములు గ్రామస్తులపై ఉండాలని కోరారు. గ్రామ భజన భక్తులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేత

**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండాకు చెందిన ఇద్దరు అక్క చెల్లెలు పురుగుల మందు తాగి ఎల్లారెడ్డిపేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతునట్లు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి పేదరికం ఉండటం ఈ విషయం గత ఆరు రోజుల క్రితం జరిగింది. వారి కుటుంబనికి రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ అలీ 5000/- రూపాయలు, జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి 5000/- రూపాయలు అలాగే మాజీ ఎంపీటీసీ చందర్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, రామారెడ్డి ఎస్టి సెల్ అధ్యక్షులు బోజూనాయక్, తిరుపతి 12000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాజు నాయక్, సర్య, మోహన్, రెడ్డి తదితరులు గీ పాల్గొన్నారు.



# త్రిలింగేశ్వర ఆలయానికి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి):** త్రిలింగేశ్వర ఆలయానికి పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగేశ్వరా ఆలయంలోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోరికలు తీర్చే త్రిలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని త్రిలింగేశ్వర ఆలయం పెద్ద పుణ్యక్షేత్రం కావాలని సుమారు వెయ్యి సంవత్సరాల గల ఈ దేవాలయంలో ఎన్నో శక్తులతోని తాంత్రికత్వంతో బంధించబడిందని దేవాలయ అభివృద్ధికి గత సంవత్సర కాలం నుండి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం గుడి చుట్టూ కొనసాగుతున్న సున్నపుసు తొలగించే పనులు ఆయన పరిశీలించారు.ఎన్నికల కోడ్ ముగియగానే పురావస్తు శాఖచే అనుమతులు తీసుకొని నాయకులు ఇచ్చిన సొంత నిధులతో కెమికల్





వాష్ పనులు చేపడతామని ఆయన అన్నారు. అప్పటి రాజులచే మూడు లింగాలు గల ఈ ఆలయం నిర్మించబడ్డదని ఈ సంపదను కాపాడుకోవడానికి అహర్నిశలు కృషి చేసి దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు.గతంలో భక్తుల సౌకర్యార్థం తాండూర్ గ్రామం నుంచి ఆలయం వరకు సిసి రోడ్డును నిర్మించామని,త్వరలో మరుగుదొడ్లు దేవాలయానికి మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ దేవాలయాన్ని పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనేదే నా కోరిక అన్నారు.ఈ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న ఆలయ కమిటీ సభ్యులకు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రరెడ్డి,మైనారిటీ అధ్యక్షులు ఇమాం,ఎల్లారెడ్డి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్ నాయకులు సంజీవులు,మధు,రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11616 మంది పురుషులు, 4793 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నరని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అందించిన పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించుకోవాలి, బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ , తదితర సామాగ్రి లను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకొన్ని వెళ్లాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియపరచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, సీపీఓ రాజారాం, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పత్తి మందు తాగి మహిళా ఆత్మహత్య

తాడ్వాయి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి ఒక మహిళ పత్తి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తాడ్వాయి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... తాడ్వాయి గ్రామానికి చెందిన సావిత్రి (40) భర్త లక్ష్మణ్ మద్యం సేవించి ఇంటికి వచ్చినందుకు భార్యాభర్తల మధ్య గొడవ జరిగిందని, గొడవ జరిగిన సందర్భంగా మనస్థాపానికి గురై క్షణికావేశంలో సావిత్రి ఇంట్లో ఉన్న పత్తి మందు తాగిందని తెలిపారు. ఈ విషయం గమనించిన భర్త లక్ష్మణ్, కుమారుడు కలిసి చికిత్స కొరకు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ కు తరలించారనీ, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందిందని తెలిపారు. సావిత్రి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.





## స్వామివారి సేవలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు

రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువైన శ్రీ కాలబైరవ స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా గాంధారి మండల అధ్యక్షురాలు వసుంధర, రామారెడ్డి మండల అధ్యక్షురాలు దండబోయిన అంజవ్వ రవి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివరాత్రి సందర్భంగా షేక్ ఫైజోద్దీన్ పండ్ల పంపిణీ

**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రంగంపేట గ్రామంలో మతాలకతీతంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హిందూ బంధువులు అందరూ ఉపవాసాలతో ఉంటారని సాయంత్రం ఉపవాసం విడుచుట కొరకు షేక్ ఫైజోద్దీన్ ఇంటింటికి పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. అదేవిధంగా మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాసం ఉన్న భక్తుల కొరకు గురువారం అన్నదాన కార్యక్రమానికి అవసరమైన వస్తు సామాగ్రి బియ్యం నూనె కిరాణా సామాన్, తదితర రకాల వస్తువులను, పూజకు కావలసిన పూజ సామాగ్రి తో పాటు షేక్ ఫైజోద్దీన్ ఆల్ మర్ హబ సూపర్ మార్కెట్ తరపున అందజేయడం జరుగుతుందని తెలిపారు.





## నీలకంఠేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్

**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై శివపార్వతుల కళ్యాణం కనుల పండువగా జరిగింది. పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచసూక్తహోవనము నిర్వహించారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలు తరలివచ్చారు. భక్తులు శివపార్వతులకు ఒడి బియ్యం సమర్పించుకున్నారు.

### ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే

మహాశివరాత్రి ని పురస్కరించుకొని నీలకంఠ ఆలయంలో ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక పూజలు చేసి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పరమశివుడి అనుగ్రహంతో ప్రజలను క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఆలయంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇక అంతా ఓటర్ల చేతుల్లోనే..!

## ఆర్. రామ్మూర్తి MA



రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) నేను నాదేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు.ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను.పోరాడి రాజులవుతారో ..! అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు.అలాగే "గుడ్లగూబ పగలు చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని,ప్రజాస్వామ్యాన్ని చూడలేరని" అబ్దుల్ కలాం చెప్పారు."ఈ ఎన్నికలు పట్టభద్రులు ఉపాధ్యాయుల తో ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు.

".ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దాననుసారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు.అందులో భాగాంగాన్నే మనదేశంలో కూడా వంశాను క్రమ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చామని అనుకుంటున్నాము.రాష్ట్ర అభివృద్ధి అనేది..అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్నదన్నది అందరికీతెలిసిందే.పాలకులు ఎన్నికకాబడాలంటే అది ఓటరుచేతుల్లో ఉంటుంది.ఇదికూడా మీకు తెలిసిందే.అంటే ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏ మేరలో ఉంటుందో అవగతమవుతుంది.అలాంటి సమయంలో ఓటరు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి,మంచి వ్యక్తిని ఎన్నుకొని, మంచి వ్యక్తిత్వం ఉన్న స్వభావం కలిగిన వ్యక్తిని అసెంబ్లీకి పంపడానికి పూనుకోవాలి.కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు.ఓటుహక్కు అనేది భారతీయులకు భారతరాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం.కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాలల్లో వుండే పట్టభద్రుల ఓటర్లకు ప్రజాస్వామిక విధానంపట్ల సరైన అవగాహనలేక,తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అంటే ఒకకారణం ఉంటుంది.కానీ నగరాలలో ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజాస్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉండి,వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా,పాలకులను ఎన్నుకోకపోవడం దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి.వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా ఒకరి పైమరొకరు విమర్శించుకుంటూ,ఒకరిపై మరొకరుచివాట్లుపెట్టుకుంటూ అమలుకాని హామీలను ఇచ్చుకుంటూ,సినిమాడైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ,పేద ప్రజలకు ఎన్నో వాగ్దానాలను ఇస్తారు. పలు నియోజకవర్గాలలో వివిధ రాజకీయపార్టీలపక్షాన నాయకులు పోటీలో నిలబడితే, మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు.ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరు యొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈ సమయంలో ఓటరు మహాశయులు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే మరో ఐదేళ్ళు అభివృద్ధికి ఆమడదూరంలో పట్టభద్రుల భవితవ్యం ఉండక తప్పదు. ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో 2025 ఎమ్మెల్సీ ఎన్నికలు నేటితో ముగుస్తుంది.నేడు ఎన్నికలు జరగబోతున్నాయి.ఇప్పటికే ఎన్నికలకమిషన్ జరగబోవు ఎన్నికలకు అన్నిరకాల ఏర్పాట్లను పూర్తిచేసి, విధినిర్వహణలో ఉన్న సిబ్బందితో పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని ముగించుకొని,ఎన్నికల ప్రక్రియను సజావుగా విజయవంతం చేయడానికి నిబంధనమైపోయింది.ఇక చివరిగా మిగిలింది రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధిదశలోకి తీసుకుపోయే నాయకులను ఎన్నుకునే పట్టభద్రుల ఓటర్ల చేతుల్లోనే మిగిలిఉన్నది.గత రెండుమూడు మాసాల నుండి రాష్ట్రంలోనే అన్ని రాజకీయపార్టీలలో ఉన్న నాయకులు మరియు స్వతంత్ర అభ్యర్థులు తమపరిధిలో ప్రచారపర్వం కొనసాగించి,చివరి అంకంకోసం నిమగ్నమైపోయారు.ఈ ప్రచారాలలో ఎన్నో ఆసక్తికర విషయాలు,సంఘటనలు చోటుచేసుకోవడం ఒక్కెత్తైతే,వివిధ న్యూస్ చానల్స్ లలో నిర్వహించే చర్చకార్యక్రమాలలో రాజకీయవిశ్లేషకులు,మేధావులు, రాజకీయవేత్త లు ఇచ్చిన సమాచారం సైతం రాష్ట్రప్రజలను ఆలోచింపజేసిందనడంలో నిజంలేకపోలేదు.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే పార్టీలో నిర్వహించిన సర్వేలు మినహాయిస్తే,వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలుసైతం ఒక్కొక్కసారి ఒకపార్టీకి,ఒక్కొక్క అభ్యర్థికి ఆమోదం పలుకుతుందని చెప్పడం,ఒక్కెత్తైతే,క్షేత్రస్థాయిలో సైతం కొంతమంది పలు సమయాల లో ఎవరికి మద్దతునిస్తున్నారో తెలియకుండా ఒకింత ఆందోళనలకు గురిచేస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తంలేదు. ఇదియేగాకుండా ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపైమరొకరు చేసుకున్న ఆరోపణలు,ప్రతి ఆరోపణలు అందరూ తిలకించారు.

చివరగా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని వాస్తవాలను చర్చించి నిక్కచ్చైన నాయకుడిని ఎన్నుకోవడానికి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత మిగిలి ఉన్నది.ఎలక్షన్ కమిషన్ విధించిన పరిమితుల మేరకు ఇక నిర్ణయం మీదే పట్టభద్రుల భవితవ్యం మన చేతిలోనే..!



# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 26** పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి తహశీల్దార్ దశరథ్ ను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ్, ఎస్సై మహేందర్, ఆర్ఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.